## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27.12.2018.**

## ఘనంగా ముగిసిన విజయవాడ సిటీ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2018

విజయవాడ సిటీ సిటీ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2018 ముగింపు వేడుకలు ది.27.12.18న స్థానిక సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో సందడి వాతావరణంలో ఘనంగా ముగిసాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు ముగింపు వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేయగా ఆయనకు విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి.తిరుమలరావు ఐపిఎస్ మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది మరియు అధికారుల నుండి డిజిపి గారు గౌరవ వందనం స్వీకరించి, క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శ్రీ డిజిపి గారి చేతులమీదుగా పతకాలు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించడం జరిగింది.

ది.24.12.18 నుండి ది.27.12.18 వరకు జరిగిన పోలీస్ స్పోర్ట్స్&గేమ్స్ మీట్‌లో **(1)** లా & ఆర్డర్-1 జోన్, **(2)** లా & ఆర్డర్-2 జోన్, **(3)** ట్రాఫిక్ జోన్, **(4)** క్రైమ్ జోన్ మరియు **(5)** సి.ఏ.ఆర్, & సి.ఎస్.డబ్ల్యూ జోన్‌ల నుండి 269 మంది పోలీస్ సిబ్బంది మరియు అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, హ్యాండ్ బాల్, బాస్కెట్‌బాల్, షటిల్, టెన్నిస్ అలాగే రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, త్రిపుల్ జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావలిన్, హేమర్‌త్రో తదితర పోటీలు నిర్వహించగా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ మరియు ఇండివీజ్యువల్ (వ్యక్తిగత) ఛాంపియన్‌షిప్‌లను సి.ఏ.ఆర్, & సి.ఎస్.డబ్ల్యూ జోన్ కైవసం చేసుకుంది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి.తిరుమలరావు ఐపిఎస్ గారు మాట్లాడుతూ... అనేక సంవత్సరాల అనంతరం పునఃప్రారంభించిన ఈ క్రీడల్లో సుమారు 10 శాతం వరకు పోలీసు సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారని ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, ఫిట్‌నెస్‌కు ప్రామాణికం పోలీసులన్న గౌరవ సిఎం గారి మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని డిజిపి గారి ఆదేశాల ప్రకారం స్టేట్‌లెవల్ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌కు ఎంపికచేయడం జరుగుతుందన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్‌గా తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శాఖాపరంగా నిర్వహించిన పలు వినూత్న కార్యక్రమాలకు డిజిపి గారు చొరవచూపి తోడ్పాటునందిస్తూ ప్రతిక్షణం వెన్నంటి ఉన్నందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం కూడా నగరంలో ఇదే తరహాలో పోలీసు క్రీడలు నిర్వహించేందుకు సహకారం, ఆశీస్సులు అందించాలని కోరారు.

ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ .... 14 సంవత్సరాల అనంతరం తిరిగి విజయవాడ పోలీస్ క్రీడలు నిర్వహించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, పోలీస్ స్పోర్ట్ & గేమ్స్ మీట్‌ను ముందుకు తీసుకువచ్చి అత్యంత ఘనంగా నిర్వహించిన పోలీస్ కమీషనర్ గారిని అభినందించారు. విజయవాడ నగరంలో బేసిక్ పోలీసింగ్‌ను తీసుకురావడంలో గాని, సాంకేతిక పురోగతి సాధించడంలో గాని, ముందుచూపుతో వివిధ ఉత్తమ విధానాలకు శ్రీకారంచుట్టి వాటిని ముందుకు తీసుకువెళ్ళడంలో విజయవాడ పోలీస్ కమీషనర్ గారి కృషి ఉందని, మంచి పాజిటివ్ దృక్పదం కలిగిన నాయకుడిగా పోలీస్ కమీషనర్ గారిని అభివర్ణించారు. ఈ క్రమంలో విజయవాడ సిటీ పోలీస్ స్పోర్ట్ & గేమ్స్ మీట్‌ను పోలీస్ కమీషనర్ గారు అత్యంత ఘనంగా నిర్వహించారన్నారు. ఇకపై అన్ని జిల్లా పోలీసు శాఖల్లో పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు. వత్తిడిలను అధిగమించేందుకు క్రీడలు చాలా దోహదం చేస్తాయని, ముఖ్యంగా క్రీడలు ఆడటం వలన క్రమశిక్షణ వస్తుందని తెలియజేశారు. ప్రతి మనిషి దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామం తప్పనిసరని, తద్వారా శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉంటారన్నారు. పోలీసులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని మనసు సక్రమంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందిచవచ్చున్నారు. పిల్లలకు చిన్న వయసు నుండే క్రీడల అవశ్యకతను తెలియజేసి వారికి ఆసక్తి పెంచాలన్నారు.

కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపిలు, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయరాణి, ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--